జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం... ప్రజల కోసం
సిద్దిపేట
శుక్రవారం | 14 | నవంబర్ | 2025 | పేజీలు : 8

## శ్రీవాణి స్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలు




2లో..




# బ్రోకర్ల దందా బంద్ కావాలె

- ప్రయివేట్ ఆసుపత్రుల్లో చార్జీల చార్జులెక్కడ..!
- ట్రాక్టర్లు తీసుకున్న లబ్ధిదారులెవ్వరూ..?
- చెరువులు నింపేందుకు కాలువలేవి
- ప్రోటోకాల్ పాటించకుంటే పెన్నుకు పని చెబుతా
- పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు

**సిద్దిపేట, నవంబర్ 13(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ ఆసుపత్రులు ఉన్నవి పేదలకు వైద్యం అందించేందుకా.... వైద్యం కోసం వచ్చిన వారిని ప్రయివేటు ఆస్పత్రులకు పంపుతూ దందా చేసేందుకా అంటూ మెదక్ పార్లమెంటు సభ్యులు మాదవనేని రఘునందన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.100 పడకల ఆసుపత్రి మంచిదే...53 మంది వైద్యులు మరీ మంచిది.. అయినప్పటికీ ప్రతి చిన్న విషయానికి ప్రయివేట్ కు ఎందుకు పంపిస్తున్నారు.. యద్దేచ్ఛగా ఆసుపత్రి కాంపౌండ్ లో బ్రోకర్లకు ఎం పని అంటూ ఎం.పి మండిపడ్డారు. గురువారం నాడు సిద్దిపేట జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో దిశ కమిటీ సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ హైమావతితో కలిసి సమావేశంలో పాల్గొన్న ఎం.పి వైద్య ఆరోగ్య శాఖ పై చర్చ మిగతా 2లో..



## లారీలు రాకపోవడంతో రైతుల ఇబ్బందులు



5 లో

## అవినీతి పై దర్యాప్తు జరిపించండి

**కౌన్సిలర్ ముత్యాల శ్రీదేవి బుచ్చిరెడ్డి**

సిద్దిపేట,నవంబర్ 13(ప్రజాజ్యోతి):-సిద్దిపేట మున్సిపల్ , రెవిన్యూ, ఇరిగేషన్, డబుల్ బెడ్రూమ్ ఇండ్లలో జరిగిన , జరుగుతున్న అవినీతి పైన ఎంక్వాయిరీ కమిటీ వెయ్యాలని పట్టణ ఏడవ వార్డు కౌన్సిలర్ ముత్యాల శ్రీదేవి బుచ్చిరెడ్డి కోరారు.ఈ మేరకు దిశ సమావేశం సందర్భంగా గురువారం నాడు సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు, మిగతా 8లో..



# బ్రోకర్ల దందా బంద్ కావాలె

మొదటి పేజీ తరువాయి..

సమయంలో గజ్వేల్ ప్రభుత్వఆస్పత్రిలో జరుగుతున్న విధానం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం మారేనాటికి 1.80 కోట్ల మిగులు ధనాన్ని ఇచ్చి వెళితే ఇప్పుడు ఆ డబ్బులు ఏమయ్యాయని, ఏసీ ల పేరుతో స్వాహా చేసిన రు.15 లక్షల లెక్కలు తెలాలని, పని చేయకున్నా జీతాలు తీసుకుంటున్న వారిని వెంటనే అరికట్టాలని,వారి నుండి తీసుకున్న జీతం తాలూకు డబ్బులు రికవరీ చేయాలాని సంబంధిత వైద్యాధికారికి సూచించారు ,తీరు మారాలని లేని పక్షంలో చర్యలు తప్పవన్నారు.సిద్దిపేట జిల్లాలో 293ప్రయివేట్ ఆసుపత్రులు ఉన్నాయని కానీ ఒక్క ఆసుపత్రికి కూడా సరైన ఫైర్ అనుమతులు లేవని, పద్ధతి మార్చుకోవాలని సూచించారు. ఆస్పత్రులన్నీ కమర్షియల్ బంగ్లాల్లో ఉన్నాయని ఒక్క ఆసుపత్రికి కూడా సరైన పార్కింగ్ సౌకర్యం లేదన్నారు. కనీసం ఆసుపత్రిలో వైద్య చార్జీల పట్టిక కూడా లేకపోవడం గమనార్హం అన్నారు.వెంటనే జిల్లా వైద్యాధికారి ఆసుపత్రుల్లో వెనువెంటనే చార్జీల చార్టులు అమలు చేయాలని సూచించారు.

## రైతులను మోసం చేయవద్దు....





ఆరుగాలం కష్టపడి పంటను అమ్ముకునే సమయంలో రైతులను మోసం చేయటం మంచిది కాదని ఎం.పి రఘునందన్ రావు సూచించారు. ప్రభ్యుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు కొనుగోలు చేయకుండా తేమ శాతం సాకుగా చూపుతున్నారని, అదే విదంగా పత్తి కొనుగోలు విషయంలోనూ జిన్నింగ్ మిల్లుల యజమానులు సైతం ఇదే పద్ధతి అవలంభిస్తున్నారని, ట్రాక్టర్లలో పత్తిని తిసుకువస్తే సదరు యజమానులు కొనుగోలు చేయటం లేదని, తెల్లారి అమ్ముకుందామనుకుంటే తేమ శాతం సాకుగా చూపుతున్నారని, ఇక మీదట జిన్నింగ్ మిల్లుల ఎదుట రాత్రి వాహనాలను నిలిపితే వాటికి టార్పాలిన్లు ఇవ్వాల్సిన భాధ్యత సదరు మిల్లుల యజమానులదేనని, ఇక ముందు ఇలాంటి సమస్యలు ఉత్పన్నం కావొద్దన్నారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పనిముట్ల వివరాలు తప్పనిసరిగా ప్రతి రైతుకు తెలియాలని, ఈ మేరకు విస్తృత ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు.గతంలో ట్రాక్టర్లు ఎవరికి ఇచ్చారో వారి వివరాలు తక్షణమే అంధించాలని, ట్రాక్టర్ల కేటాయింపులో అనర్హులు ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని వివరాలు ఇవ్వాలని వ్యవసాయాధికారికి సూచించారు.

## ఫ్లై ఓవర్ నిర్మాణంలో జాప్యం ఎందుకు......

అనేక ప్రమాదాలకు నెలవుగా మారుతున్న ఎంపిడిఓ చౌరస్తా, రంగదాంపల్లి చౌరస్తా ల మీదుగా జిల్లా గ్రంథాలయం నుండి మిట్టపల్లి వరకు నిర్మించనున్న ఫ్లై ఓవర్ నిర్మాణం ఎందుకు జాప్యం చేస్తున్నారని వెనువెంటనే పనులు పూర్తి చేయాలని, అండర్ పాస్ అనే ఆలోచన విరమించుకోవాలన్నారు.

## మట్టి గుట్టలు పోయేదెన్నడు......

మల్లన్నసాగర్, కాలువల నిర్మాణంలో భాగంగా తీసిన మట్టి తొగుట పరిసరాల్లో గుట్టలుగా పేరుకుపోయింది, వెంటనే టెండర్లు వేసి అవసరం ఉన్నవారికి నామమాత్రపు ధరలకు అంధించే ఏర్పాట్లు చేయాలన్నారు.

ప్రోటోకాల్ పాటించకుంటే పెన్ను పెట్టాల్సి వస్తది....

భాద్యతయువతమైన పదవిలో కొనసాగుతూ కూడా ఇంకా ప్రొటోకాల్ పాటించని అధికారులను చూస్తుంటే సిగ్గేస్తుందని, ఎం పి నిధుల నుండి చేపట్టే పనుల సమాచారం కూడా ఇవ్వటం లేదని,ఇచ్చినా మొక్కుబడిగా సమాచారం ఇస్తున్నారని పద్ధతి మార్చుకోవాలని సూచించారు.పద్ధతి మార్చుకోకుండా ప్రొటోకాల్ పాటించకుండా ఇష్ట మున్నట్లు వ్యవరిస్తే బాగుండదని, తాను కూడా పెన్ను,పేపర్ కు పని చెప్పాల్సింది ఉందన్నారు.

# శ్రీవాణి స్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలు

## ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు

సిద్దిపేట,నవంబర్13(ప్రజాజ్యోతి): జిల్లా కేంద్రంలోని శ్రీవాణి స్కూల్ లో గురువారం నాడు ముందస్తుగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు నెహ్రూ , భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు ,ఝాన్సీ లక్ష్మీబాయి వేషధారణలో ఆకట్టుకున్నారు. సుమారు 240 విద్యార్థిని ,విద్యార్థుల చేత నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సి .హెచ్. సత్యం మాట్లాడుతూ గత 14 సంవత్సరాల నుంచి పాఠశాలలో బాలాల దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. దేశానికి మొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలను బాలల దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. ప్రతి సంవత్సరం పాఠశాలలో బాలలదినోత్సవా సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, చిన్నప్పుడు చేసిన అల్లర్లు, జ్ఞాపకాలను మరవలేమని గుర్తు చేశారు. చదువుతోపాటు , కళలు, ఆటలు మా పాఠశాలలో ఎప్పుడు కూడా ప్రోత్సహిస్తామని, విద్యార్థులు అన్ని రంగాలలో




రాణించాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# ఇందూర్ లో క్రిషికల్ప యువ హ్యాకథాన్



సిద్దిపేట అర్బన్ , నవంబర్ 13,(ప్రజాజ్యోతి) : యువతలో సృజనాత్మక ఆలోచనలకు, సాంకేతిక ప్రతిభకు వేదికగా క్రిషికల్ప యువ హ్యాకథాన్ కార్యక్రమం ఇందూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో ఘనంగా నిర్వహించబడింది. వ్యవసాయ రంగంలో కొత్త సాంకేతిక పరిష్కారాలను అన్వేషించడం, రైతులకు ఉపయోగపడే ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహించడం ఈ హ్యాకథాన్ ప్రధాన లక్ష్యంగా నిర్వహిం చబడింది. ముఖ్య అతిథిగా హాజరైన క్రిషికల్ప స్థాపకుడు సీ.ఎం. పాటిల్ మా ట్లాడుతూ హ్యాకథాన్లు కేవలం పోటీలు మాత్రమే కాదు, అవి ఆవిష్కరణలకు పునాద న్నారు . విద్యార్థులు తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని సమాజానికి ఉపయోగపడే దిశగా మలచుకోవాలని పిలుపునిచ్చారు.హ్యాకథాన్లో వివిధ విభాగాల ఇంజనీరింగ్ విద్యార్థులు జట్లుగా ఏర్పడి వ్యవసాయ సంబంధిత సవాళ్లకు వినూత్న పరిష్కారాలను ప్రతిపాదించారు. స్మార్ట్ ఇరిగేషన్ సిస్టమ్స్, పెస్ట్ డిటెక్షన్ టూల్స్, ఏ ఐ ఆధారిత క్రాప్ మేనేజ్మెంట్ సొల్యూషన్స్ వంటి ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమం చివర్లో విజేత జట్లకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. పాల్గొన్న విద్యార్థులు, మార్గదర్శక అధ్యాపకులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి నాలెడ్జ్ పార్ట్నర్గా ఎక్స్చేంజ్ ,హేలియోస్ కంపెనీలు సహకరించాయి. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపల్ డా. వీ.పీ. రాజు, వైస్ ప్రిన్సిపల్ డా. టి. బెనర్జీ, పి.ఆర్.ఓ బొడ్డు రఘు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నూతన తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఎన్నిక

## అధ్యక్షునిగా పిడిశెట్టి నారాయణ

సిద్దిపేట,నవంబర్ 13(ప్రజాజ్యోతి): నూతన తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షునిగా పిడిశెట్టి నారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో యువజన క్రీడ శాఖ భవనం వద్ద గురువారం నాడు నూతన తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీడీజెఎసి) ఏర్పాటు జరిగింది. సిద్దిపేట జిల్లా టిజిడిజెఏసి అధ్యక్షునిగా పిడిశెట్టి నారాయణ, గౌరవ అధ్యక్షులుగా పిల్లి అంజయ్య, గౌరవ సలహాదారులు బొంగోని శ్రీశైలం గౌడ్, ఉపాధ్యక్షులు గంధమాల జగన్, తన్నీరు సాయిలు, ప్రధాన కార్యదర్శి మన్నె విష్ణు,వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేశం, సహాయ కార్యదర్శి గూడూరి బాబు, గూడూరి దుర్గయ్య, కోశాధికారి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ అర్జున్, శ్రీనివాస్, యాకూబ్, రజిత, శనిగరం రమేష్, నర్మెట శేఖర్, మహిళా విభాగం అధ్యక్షులు లావుడ్య సరిత, గౌరవ అధ్యక్షురాలు పందుల బాలమణి, ఉపఅధ్యక్షురాలు కె దేవి, ప్రధాన కార్యదర్శి ఆకారం రాణి, కోశాధికారి సుగుణ, కార్యవర్గ సభ్యులు జ్యోతి, రజిత లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు



నారాయణ మాట్లాడుతూ నా మీద నమ్మకం తోటి తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షునిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. శాయశక్తుల జేఏసీకి తీసుకునే సంక్షేమ పథకాలకు, హక్కుల పరిరక్షణకు, సంక్షేమానికి నిరంతర కృషి చేస్తానన్నారు. దివ్యాంగుల తరుపున పోరాటం చేసి దివ్యాంగులకు సంక్షేమ పథకాలు సాధించి అర్హులైన ప్రతి దివ్యాంగులకి అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేశం, జగన్,రాణి,సుగుణ, తదితర దివ్యాంగులు సభ్యులు పాల్గొన్నారు.

# వాతావరణ మార్పులకు అనుగుణంగా జాగ్రత్తలు వహించాలి



సిద్దిపేట అర్బన్, నవంబర్13 (ప్రజాజ్యోతి): ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సురభి ఆసుపత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ దినేష్, డిప్యూటీ మెడికల్ సూపర్నెంట్ డాక్టర్ శ్యామ్ రావ్ లు అన్నారు. సురభి వైద్య సంస్థల చైర్మన్ హరీందర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం సిద్దిపేట పట్టణం లోని 20వ వార్డులో సురభి సూపర్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిలర్ ఎండి రియాజుద్దీన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 454 నాలుగు మందికి పరీక్షలు నిర్వహించి 150 మందికి ఉచితంగా రక్త పరీక్షలు చేసి మందులను అందించినట్లు వైద్య బృందం తెలిపారు. పలు చికిత్సలు అవసరం ఉన్నవాళ్లకి హాస్పిటల్ కి రెఫర్ చేసినట్లు తెలిపారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్య బృందం కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ యోగేందర్, న్యూరో సర్జన్ డాక్టర్ అబ్బాస్, డాక్టర్ జలపతి నాయక్, డాక్టర్ బ్రహ్మం, పిఆర్ఓ లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి వర్గాన్నీ గుర్తించడమే ప్రజాపాలన



సిద్దిపేట రూరల్ , నవంబర్ 13, (ప్రజాజ్యోతి) : ప్రజాపాలన అంటే ప్రతి వర్గాన్నీ గుర్తించడమని , రెక్కలు, కాళ్లు లేని దివ్యాంగులను గుర్తించకుండా మీరు ప్రజాపాలన జరుపుకుంటే అది ప్రజల పాలన కాదని దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కెమ్మసారం అశోక్ మండిపడ్డారు. గురువారం రోజున ఆయన రాష్ట్రంలోని ముప్పై మూడు జిల్లాల కలెక్టర్లకు విజ్ఞప్తి చేస్తూ, డిసెంబర్ మూడు న రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులకు పరికరాల పంపిణీ జరపాలని, అదే రోజు పెన్షన్ను నాలుగు వేల నుండి ఆరు వేల కు పెంచాలని డిమాండ్ చేశారు.గత ఇరవై మూడు నెలలుగా పెన్షన్ పెంపు అమలు చేయకపోవడంతో దివ్యాంగులు సుమారు నలభై ఆరు వేల రూపాయల బకాయిలు పొందాల్సి ఉన్నాయని గుర్తుచేశారు.దివ్యాంగులను మోసం చేస్తూ వస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే, డిసెంబర్ మూడవ తేదీన ప్రపంచ వికలాంగుల దినోత్సవం రోజున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# వడ్ల బాలచారిని పరామర్శించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్



మిరుదొడ్డి, నవంబర్ 13,( ప్రజా జ్యోతి ) : ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న భూంపల్లి గ్రామానికి చెందిన వడ్ల బాలచారిని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ గౌరవ శ్రీ బక్కి వెంకటయ్య గురువారం వారి నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా బాలచారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని, వైద్యుల సూచనల మేరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట నాయకులు జన్నారెడ్డి, పాపని సురేష్, అతికం లింగం, నందాల కిషన్, వడ్ల ప్రభాకర్, వడ్ల శ్రావణ్, కమ్మరి పాండు, బక్కి అనిల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయి



కొండపాక, నవంబరు 13 (ప్రజా జ్యోతి): క్రీడలు ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయని కుకునూరుపల్లి ఎస్సైశ్రీనివాస్అన్నారు.కొండపాకలోని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ రెసిడెన్షియల్ కళాశాల ఆవరణలో ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి అండర్-14, అండర్-19 క్రీడా పోటీల ముగింపు సమావేశం గురువారం సాయంత్రం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ, గెలుపు-ఓటములు సహజమని, ఓటమిని నిరుత్సాహంగా కాకుండా తదుపరి విజయానికి నాందిగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ధైర్యాన్నీ పెంపొందిస్తాయని, క్రమశిక్షణతో కూడిన జీవనశైలికి దారితీస్తాయని అన్నారు. చదువుతోపాటు క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని విద్యార్థులను ప్రోత్సహించారు.కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మహిపాల్ రెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం విజేత విద్యార్థులకు బహుమతులు, మెమెంటోలు అందజేశారు.

### మండలంలోని బెల్ట్ షాపులు నిర్వహిస్తే

# చర్యలు తప్పవు

### సబ్ ఇన్స్పెక్టర్ కుంచం మానస



రాయపోల్ ,నవంబర్ 13( ప్రజా జ్యోతి): గ్రామాలలో అక్రమంగా బెల్టుషాపులు నిర్వహించి మద్యం విక్రయిస్తే చట్టరీ త్యా కఠిన చర్యలు తీసుకుంటామని సబ్ ఇన్స్పెక్టర్ కుంచం మా నస అన్నారు. మంగళవా రం రాత్రి బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని రాం సాగర్ గ్రామంలో పెట్రోలింగ్ చేస్తుండగా విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహించి మద్యం, విక్రయించిన, డ్రగ్స్, గంజాయి లాంటి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తూ సేవించిన ఎలాంటి అసాంఘిక కార్యక లాపాలకు పాల్పడిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నమ్మదగిన సమాచారం మేరకు రాంసాగర్ గ్రామంలో పెట్రోలింగ్ చేస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు బెల్టాపులపై దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన చెన్నగౌనిశ్రీనివాస్ గౌడ్ హోటల్ లో బెల్ట్ షాప్ లో తనిఖీలు చేపట్టగా రూ.10 వేల విలువ గల 13 లీటర్ల మద్యం పట్టుకున్నట్టు చెప్పారు. వెంటనే ఆ మద్యంను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించినట్టు చెప్పారు. శ్రీనివాస్ గౌడ్ పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అలాగే మండలంలో ఏ గ్రామంలోనైనా అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహించి మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని, ఇకమీదట ఎవరు కూడా బెల్ట్ షాపు నిర్వహించి ప్రజల మధ్య గొడవలకు కారణమవ్వొద్దని సబ్ ఇన్స్పెక్టర్ మానస హెచ్చరించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో

## కాంగ్రెస్ పార్టీదే విజయఢంకా



మిరుదొడ్డి,నవంబర్ 13, ( ప్రజా జ్యోతి ) : జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడం ఖాయమని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి అన్నారు. అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం వల్ల ప్రజల్లో విశ్వాసం మరింతగా పెరిగిం దని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిందని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతూ మంచి పాలన అందిస్తున్నందున ప్రజల మద్దతు పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు.దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం షేక్పేట డివిజన్ సమతా కాలనీ పరిధిలోని 4, 5, 6, 7, 8వ వార్డులలో నిర్వహించామని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఇదే జోరు కొనసాగుతుందని అన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం


కొండపాక,నవంబరు 13( ప్రజా జ్యోతి): కొండపాక మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ శ్రీనివాసరావు ,ఏ ఈ సత్యం తెలిపారు.కొండపాక, బందారం సబ్ స్టేషన్ ల లో మరమ్మతుల కారణం గా కొండపాక మండలం లోని కొండపాక, బందారం, అంకిరెడ్డిపల్లి, దర్గా, జప్తినాచారం, దమక్కపల్లి గ్రామాలలో శుక్రవారం 11 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటలవరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.వినియోగదారులు ప్రజలు గమనించి విద్యుత్ శాఖకు సహకరించగలరని కోరారు.

# మల్లన్న ఆలయ నిర్మాణ పనులు

# వేగవంతం చేయాలని డిసిసి అధ్యక్షుడు ఆదేశం

కొమురవేల్లి నవంబర్ 13 (ప్రజా జ్యోతి); శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థాన పరిధిలో కొనసాగుతున్న 50 గదుల నిర్మాణం మరియు క్యూ కాంప్లెక్స్ పనులను ఈ నెలాఖరుకల్లా పూర్తి చేయాలని జనగాం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అధికారులను ఆదేశించారు.వచ్చే నెలలో





జరగనున్న మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్, సిద్దిపేట ఉపాధ్యక్షులు మెరుగు శ్రీనివాస్, దేవస్థానం డైరెక్టర్ లింగంపల్లి శ్రీనివాస్, కిసాన్ సెల్ అధ్యక్షుడు బొచ్చు ఎల్లయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎర్రుల కృష్ణ, మండల సెక్రటరీ జంగని రవి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎర్రుల రాజు, మాజీ సర్పంచ్ చెరుకు రమణా రెడ్డి, మండల యూత్ సెక్రటరీలు ఉప్పల వంశీ, జనగాం శ్రీకాంత్, యేనిశెట్టి కిరణ్, టౌన్ అధ్యక్షుడు గుండా మహేష్, సోషల్ మీడియా యూత్ కోఆర్డినేటర్ కొయ్యడ ప్రశాంత్, మండల సోషల్ మీడియా కన్వీనర్ చింతల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సురభిలో అరుదైన శస్త్ర చికిత్స

### మెదడులో క్యాన్సర్

### గడ్డ చికిత్స విజయవంతం



సిద్దిపేట అర్బన్, నవంబర్ 13 (ప్రజాజ్యోతి): సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి శివారులోని సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో గురువారం అరుదైన శస్త్ర చికిత్స చేశారు.డాక్టర్ హాజీ పవార్ సాదిక్ అబ్బాస్ నేతృత్వంలో నంగునూరు మండలం నర్మెట గ్రామానికి చెందిన ఎల్లవ్వ(70) కు ఆరోగ్యశ్రీ ద్వారా మెదడుకు సంబంధించి క్యాన్సర్ గడ్డ ఆపరేషన్ విజయవంతంగా చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దీప్తి రావు మాట్లాడుతూ మిట్టపల్లి గ్రామం లాంటి పల్లెటూరుకు వచ్చి సేవలందిస్తున్న డాక్టర్ అబ్బాస్ కు ధన్యవాదాలు తెలిపారు. సిద్దిపేట జిల్లాలోనే మొట్టమొదటిసారిగా మెదడుకు సంబంధించిన అతి పెద్ద సర్జరీ అని ఈ సర్జరీ విజయవంతమై రోగి క్షేమంగా ఉన్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల వారికి కార్పొరేట్ వైద్య సేవలను ఆరోగ్యశ్రీ, అతి తక్కువ ఖర్చుతో సేవలు అందించాలన్న చైర్మన్ సురభి హరీందర్ రావ్ ఆలోచనలకు అనుగుణంగా సురభి సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో కార్డియాలజీ, యూరాలజీ, అంకాలజీ, న్యూరాలజీ, న్యూరో సర్జరీ నెఫ్రాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ,సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ, నియోనేటాలజీ, ఎంట్రాలజీ వంటి అన్ని రకాల సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ సేవలను గ్రామీణ ప్రాంతాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గ్రామాభివృద్ధి పనులు ఆదర్శం



సిద్ధిపేట రూరల్ , నవంబర్ 13, (ప్రజాజ్యోతి) : సిద్ధిపేట రూరల్ మండల పరిధిలోని చిన్నగుండవెల్లి, ఇర్కోడ్ గ్రామపంచాయతీలలో గ్రామాభివృద్ధి కార్యక్రమాలను నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్లు ,పంచాయతీ అధ్యక్షుల బృందం గురువారం పరిశీలించారు . పర్యటనలో భాగంగా బృందం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పశువుల పాకలు, గొర్రెల పాకలు, డంపింగ్ షెడ్, గ్రామ నర్సరీ, ఇర్కోడ్లోని సామూహిక గొర్రెల షెడ్డులు, చెరువు కట్టపై ఏర్పాటు చేసిన ప్లాంటేషన్ ప్రాంతాలను సందర్శించారు. గ్రామాల్లో చేపట్టిన పనులు నాణ్యంగా, గ్రామ ప్రజలకు అత్యంత ఉపయోగకరంగా ఉన్నాయని బృంద సభ్యులు ప్రశంసించారు.ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలను తమ రాష్ట్రంలో కూడా అమలు చేసేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్ర బృందానికి అబూబకర్ టీం మేనేజర్ నాయకత్వం వహించారు.22 మంది సభ్యులతో కూడిన ఈ బృందంతో పాటు స్థానిక అధికారులు శ్రీనివాస్ గౌడ్, యస్. జయరామరాజు, మహేందర్ రెడ్డి, బి. రజిత , ఏ. కిషన్ రాజ్, టెక్నికల్ అసిస్టెంట్లు పి. శ్రీనివాస్, ఎ. నాగరాజు, యు. శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు కే. రమాదేవి, యన్. రాజ్ కుమార్, గ్రామపంచాయతీల ఎఫ్ ఏ లు పాల్గొన్నారు.



# నేడు థియేటర్లలోకి గోపి గాళ్ల గోవా ట్రిప్



సిద్దిపేట ,నవంబర్ 13: తెలంగాణ యాస లో,యవ్వనంలో కుర్రోళ్ళు కోరుకునే ఎంజాయ్, గోవా లో ఎదుర్కొన్న పరిస్థితులు, పర్యావసనాలను యువత మెచ్చేలా గోపి గాళ్ల గోవా ట్రిప్ సినిమాను రూపొందించామని దర్శకులు శశి తెలిపారు. సిద్దిపేట(ఇమాంబాద్)కు చెందిన కుర్రోడు శివరాత్రి రాజు ప్రధాన పాత్రలో రూపొందిన సినిమా శుక్రవారం నాడు విడుదల అవుతున్న సందర్భంగా దర్శకులు శశి,ప్రధాన పాత్రధారి రాజు లు సినిమా విశేషాలు వెల్లడించారు. అవంతి సినిమా బ్యానర్, సాయి కుమార్ నిర్మాణ సారథ్యంలో కోటి రూపాయల బడ్జెట్ తో, ఎనిమిది ప్రదాన పాత్రదారులతో నిర్మించిన చిత్రం 70 థియేటర్లలో రిలీజ్ కాబోతుందని, శనివారం నుండి సిద్దిపేటలోని శ్రీ శ్రీనివాస్ థియేటర్ లో సినిమా ప్రేక్షకుల ముందుకు



## ప్రధాన పాత్రలో సిద్దిపేట కుర్రోడు

## ఆదరించాలని కోరిన డైరెక్టర్ శశి



రాబోతుందన్నారు.ఎంతో కష్టపడి 20 రోజుల్లో షూటింగ్ ముగించుకుని ఎక్కడా చిన్న సినిమా అనే అభిప్రాయం కల్గకుండా, సహజత్వం ఉట్టిపడేలా సినిమాను తీసామని ఆదరించి ఆశీర్వదించాలని దర్శకులు కోరారు. ప్రధాన పాత్రధారి రాజు మాట్లాడుతూ పట్టణంలోని 15 వ వార్డు ఇమాంబాద్ కు చెందిన, రోజు వృత్తి పనుచేసుకుంటూ జీవించే కుటుంబంలో పుట్టిన తాను ఎనిమిది ఏండ్ల క్రితం హైదరాబాద్ వెళ్లి సినిమానే ప్రపంచంగా బతుకుతున్నానని, అవకాశం వస్తే తానేంటో ప్రూవ్ చేసుకోవడానికి దర్శకులు శశి గోపి గాళ్ల గోవా ట్రిప్ లో అవకాశం ఇచ్చారని, ప్రాణం పెట్టి పని చేశానని ఆదరించాలని కోరారు.

### జర్నలిస్టుల మద్దతు....

తెలంగాణ మాండళికాన్ని ఉపయోగించి, సహజత్వం ఉట్టిపడేలా తీసిన సినిమాలో సిద్దిపేట కుర్రోడు రాజు ఉండటంతో సినిమా హిట్ కావాలని ఆకాంక్షిస్తూ రాజును అభినందించారు సిద్దిపేట జర్నలిస్టులు. సినిమా ద్వారా రాజుకు మరిన్ని అవకాశాలు రావాలని, భవిష్యత్ లో ఉన్నతస్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు.

# హుస్నాబాద్ శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా స్పోర్ట్స్ డే

హుస్నాబాద్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి):హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో క్రీడా దినోత్సవం సందర్భంగా ఘనంగా నిర్వహించారు. క్రీడా దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో ఘనంగా పిల్లలు, తల్లిదం డ్రులతో ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ క్రీడలు మానసి కోల్లాసానికీ, శారీరక ధృడత్యానికి ఉపయోగపడతాయన్నారు. పిల్లలకు మొబైల్ వాడకం, ఆన్ లైన్ గేమ్స్ ఆడడం వలన పిల్లల శరీర





అవయవాలు కండ్లు, మెదడు దెబ్బ తిని మానసికంగా ఎదగలేరని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు.పాఠశాల ప్రిన్సిపాల్ రాము మాట్లాడుతూ పిల్లలలో మానసిక ధృడత్యం, పోటీ తత్వం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు. జీవితంలో క్రీడలు ఒక భాగం కావాలని భౌతిక ఆటలు పిల్లలకు భవిష్యతులో ఉపయోగపడుతాయని, పిల్లలకు మార్గదర్శకత్వాన్ని నిర్దేశిస్తాయని అన్నారు..ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాలల సిద్దిపేట్ జోన్ ఏజీఎం మధుసూదన్ రెడ్డి, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్

మిరుదొడ్డి, నవంబర్ 13, ( ప్రజా జ్యోతి ) : అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో ని గురువారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట జాతీయ ప్రధాన రహదారి పైన ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైనాయి. ఈ సమాచారం తెలుసుకున్న భూంపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నటువంటి కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్ 108 అంబులెన్స్ లో క్షతగాత్రులను రామాయంపేట ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. క్షతగాత్రులు కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన భాస్కర్, బాబూలాల్, గా గుర్తించారు. మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్ ను పలువురు అభినందించారు.

# లారీలు రాకపోవడంతో రైతుల ఇబ్బందులు



మిరుదొడ్డి, నవంబర్ 13, ( ప్రజాజ్యోతి ) : లారీల కొరతతో అన్నదాతలు ఇబ్బందులకు గురవుతున్నారు. మొక్కజొన్నలు తూకం అయినప్పటికీ లారీల కొరతతో రోజుల తరబడి పడిగాపులు కావాల్సి వస్తుందని రైతులు వాపోయారు. మిరుదొడ్డి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. పిఎసిఎస్ ఆధ్వర్యంలో చక చక మొక్కజొన్నల తూకం అవుతున్నప్పటికీ లారీల కొరతతో తూకం వేసిన మొక్కజొన్నలు బస్తాలు అక్కడే నిలిచిపోతున్నాయని అన్నదాతలు ఆరోపిస్తున్నారు. లారీలు రాకపోవడంతో రోజుల తరబడి కొనుగోలు కేంద్రంలో ఉండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకు హమాలీలు సుమారు నాలుగు లారీల ధాన్యాన్ని తూకం వేస్తున్నప్పటికీ కేవలం ఒక లారీ మాత్రమే కొనుగోలు కేంద్రానికి వస్తుందన్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రానికి లారీల కొరత లేకుండా చూడాలని అన్నదాతలు కోరుతున్నారు.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు రాజ్యాంగ సవరణ చేయాలి

## 9వ షెడ్యూల్లో చేర్చాలని బీసీ ధర్మ పోరాట దీక్ష





హుస్నాబాద్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి):విద్య, ఉద్యోగ, రాజకీయాల రంగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి, 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేస్తూ గురువారం పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తా లో ధర్మ పోరాట దీక్ష నిర్వహించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలన్నారు. అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్ళే భాధ్యత రాష్ట్ర ప్రభుత్వందే అన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లును ఆమోదం చేసి బీసీ లకు రిజర్వేషన్స్ కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సినదౌత చేసిందని, ఇపుడు కేంద్రం దీనికి పూర్తి బాధ్యత వహించాలన్నారు. కేంద్రం బీసీ లకు అనుకూలంగా ఉంటుందో లేక బీసీల



ద్రోహిగా ఉంటుందో కేంద్రం పైనే ఆధారపడి ఉంటుందన్నారు. బీసీ జెసీ పిలుపు నిచ్చిన అష్టాంగ ఆందోళన కు బీసీ సమాజం, సహచర సామాజిక కులాలు స్పందించి, ఉద్యమంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ దీక్ష బీసీ జెఏసి కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్, సిద్దిపేట జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ కేడం లింగమూర్తి, హుస్నాబాద్ సింగిల్ విండో ఛైర్మన్ బోలిశెట్టి శివయ్య, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు చిత్తారి రవీందర్, మాజీ ఎంపిపి ఆకుల వెంకన్న, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అన్వర్, బిఎస్పి నియోజకవర్గ అధ్యక్షులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేష్, ఓయూ జెఏసీ, కాంగ్రెస్ నాయకులు గంపల శ్రీనివాస్, జెఏసీ నాయకులు ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, మెతుకు కొమురయ్య, మాజీ కౌన్సిలర్ చిత్తారి పద్మ, నాయిని రజిత, కోడూరి శ్రీదేవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెరుమాండ్ల నర్సాగౌడ్, గట్టు రాములు, కోడం ప్రభాకర్, బీసీ ఐక్య వేదిక నాయకులు మార్క అనిల్ గౌడ్, మాజీ కౌన్సిలర్ లుపెరుక భాగ్య రెడ్డి, వల్లపు రాజు, పున్న సది, భూక్య సరోజన, బూర వెంకన్న, ముక్కెర సంపత్, బొంగోని శ్రీనివాస్ గౌడ్, అలువోజు రవీందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వడ్డేపల్లి వెంకట రమణ, కోమటి సత్యనారాయణ, నాయిని రజిత, అనిల్, మాలమహానాడు నాయకులు వెన్న



రాజు, కిషోర్, నోముల బాలయ్య, ఎండి హాసన్, పచ్చిమట్ల శ్రీకాంత్, శివ, బొల్లి శ్రీనివాస్, కేశవేణి రమేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలయ్య, సంపత్, శ్రీనివాస్ యాదవ్, కోహెడ కొమురయ్య, గాజుల భగవాన్, ముడిక సంపత్, మెతుకు లక్ష్మణ్, పొన్నం మల్లయ్య, కాషబోయిన సాంబరాజు, మాజీ సర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.







## న్యాయవాదిపై పోలీసుల దాడిని తీవ్రంగా ఖండించిన పట్టణ న్యాయవాదులు

### కోర్టు ఎదుట న్యాయవాదుల ధర్నా



హుస్నాబాద్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి): నిర్మల్ కోర్టు సీనియర్ న్యాయవాది అనిల్ కుమార్ పై పోలీసులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ గురువారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కోర్టు ఎదుట న్యాయవాదులు ధర్నా చేపట్టారు. చట్టాన్ని రక్షించవలసిన పోలీసులే చట్టాన్ని చేతిలోకి తీసుకొని న్యాయవాదిపై దాడి చేయడం దారుణమని న్యాయవాదులు అన్నారు. రోజురోజుకు న్యాయవాదులపై దాడులు పెరుగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా బార్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు.

## ఇంటర్ కళాశాలల అభివృద్ధికి 60 కోట్ల నిధులు మంజూరు

**ప్రతి క్లాస్ రూమ్ లో సీసీ కెమెరా ఏర్పాటు, నిరంతరం పర్యవేక్షణ**

**అధ్యాపకుల చిత్తశుద్ధి తోనే ఇంటర్ కళాశాలల అభివృద్ధి**

**సిద్దిపేట జిల్లా ఇంటర్ విద్యాధికారి రవీందర్ రెడ్డి**

హుస్నాబాద్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి): సమగ్ర సాంకేతిక మార్పులతో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం సమగ్ర మార్పులకు శ్రీకారం చుట్టిందని, ఇంటర్ కళాశాలల అభివృద్ధికి 60 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని సిద్దిపేట జిల్లా ఇంటర్ విద్యాధికారి రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణం లోని బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు, అధ్యాపకులకు ముఖ ఆధారిత అటెండెన్స్ తోపాటు ప్రతి శనివారం హెల్ప్ ప్రోగ్రామ్ నిర్వహించి క్రీడలు నడిపించడం, ప్రతి సబ్జెక్టులో వెనుకబడిన విద్యార్థులను ప్రత్యేక శ్రద్ధ వహించి రాష్ట్రంలో జిల్లా స్థాయిని ప్రథమ స్థానంలో ఉంచడానికి అధ్యాపకుల కృషి ఎంతో ముఖ్యమన్నారు. ప్రతి క్లాస్ రూమ్ లో సీసీ కెమెరాలను బిగించి నిరంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి హైదరాబాదులో ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి రాష్ట్రంలోని 430 కళాశాలలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ముందంజలో ఉండడానికి అధ్యాపకులే వెన్నుముక లాంటి వారని వారు చిత్తశుద్ధితో పని చేస్తే ఫలితం తప్పకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ లు గంగాధర్, లలిత, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

### రాయపోల్ ఎస్ఐ కుంచం మానస



రాయపోల్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి):వాహనదారులు మద్యం సేవించి వాహనాలను నడిపితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయ నిరాయపోల్ ఎస్ఐ కుంచం మానస అన్నారు. రాయపోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో తిమ్మక్ పల్లి గ్రామ సమీపంలో వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. కారు నడిపే వాహనదారులు సీట్ బెల్ట్, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని తెలిపారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపితే పదివేల జరిమానా లేదా జైలుకు పంపించడంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందన్నారు. దానిలో భాగంగానే వాహనాల తనిఖీలలో చిన్నమాసాన్ పల్లి గ్రామనికి చెందిన సోక్కం ప్రశాంత్ అనే వ్యక్తీ మద్యం సేవించి వాహనం నడుపుతున్నాడు. అతడిని డ్రంక్ అండ్ డ్రైవ్ బ్రీత్ ఏనలైజర్ పరీక్షించగా మద్యం సేవించినట్టు రిపోర్టు వచ్చింది. ప్రశాంత్ పై కేసు నమోదు చేసి గజ్వేల్ కోర్టు మేజిస్ట్రేట్ స్వాతి ముందు హాజరు పరచగా , ప్రశాంత్ కు 3 రోజుల జైలు శిక్ష కరారు చేయడమైందని ఎస్ఐ తెలిపారు.

## నూతనంగా నిర్మించుకుంటున్న ఇంటి గోడలను కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



రాయపోల్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి): నూతనంగా నిర్మించుకుంటున్న ఇంటి గోడలను కొందరు వ్యక్తులు కూల్చివేసిన వారిపై కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాయపోల్ ఎస్ఐ కుంచం మానస అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ముంగిస్ పల్లి ఎస్సీ కాలనీలో మన్నె రేణుక రమేష్ దంపతులకు ప్రభుత్వం నిర్మించే ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇల్లు మంజూరు కాగా ఇటీవల నిర్మాణ పనులు చేపట్టారు. అట్టి నిర్మాణం 347/అ/3 సర్వే నెంబర్ లో 3 గుంటలు, 347/అ సర్వే నెంబర్ లో 3 గుంటలు మొత్తం 6 గంటల విస్తీర్ణం గల వారి సొంత భూమిలో ఇంటి నిర్మాణం చేపడుతున్నారు. అదే గ్రామానికి చెందిన మన్నె నర్సయ్య కుమారులు బాల సాయి, కిషోర్ తో పాటు స్వీటీ, సాయి, లక్ష్మి, రేఖ, యాదమ్మ, మరి కొంతమంది కలిసి ఇంటి పై దాడి చేసి నిర్మాణంలో ఉన్న గోడలను కూల్చివేసి 4 సీసీ కెమెరాలను పూర్తిగా ధ్వంసం చేశారు. అలాగే మన్నె రేణుక రమేష్ దంపతులపై బూతులు తిడుతూ దాడికి పాల్పడ్డారు. వెంటనే బాధితులు మన్నే రేణుక రమేష్ దంపతులు పోలీసులను సంప్రదించి పైన తెలిపిన ఆరుగురు వ్యక్తులతో మాకు ప్రాణహాని ఉందని ఫిర్యాదు చేయగా సదరు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని రాయపోల్ ఎస్ఐ కుంచం మానస తెలిపారు.

# అపరిచిత వ్యక్తులు పట్ల జాగ్రత్తగా ఉండాలి

### రాజ గోపాల్పేట ఎస్ఐ వివేక్



నంగునూర్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి): అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని రాజగోపాల్పేట ఎస్సై వివేక్ అన్నారు గురువారం నాడు మండల పరిధిలోని బద్దిపడగ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాల గురించి అలాగే గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ఈవిటీజింగ్ గంజాయి తోపాటు ఇతర మత్తు పదార్థాలు డ్రగ్స్ మరియు తదితర అంశాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా రాజగోపాల్పేట ఎస్సై వివేక్ మాట్లాడుతు పాఠశాల విద్యార్థులకు వివిధ చట్టాలపై అవగాహన కల్పింపిస్తూ షిటీం యొక్క ప్రాముఖ్యత వారు నిర్వహించే విధులు బాల్య వివాహాలు ఫోక్స్ చట్టాలు సోషల్ మీడియా ద్వారా వచ్చే పరిణామాలు సైబర్ నేరాల గురించి మైనర్ డ్రైవింగ్ చేయడం ద్వారా వచ్చే పరిణామాల గురించి అలాగే మహిళలు సెల్ఫ్ కాన్ఫిడెన్స్ సెల్ఫ్ డిఫెన్స్ పిల్లల రక్షణ కూడా చట్టాల గురించి సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న నష్టాలు లాభాల గురించి విద్యార్థులకు వివరించారు అలాగే సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది అన్నారు మహిళలను ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100 సిద్దిపేట సిటీ వాట్సాప్ నెంబర్ 8712667434, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498, అలాగే మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435, నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు సమాచారం అందించిన వారి పేర్లు గోప్య యంగా ఉంచడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ ఉపాధ్యాయుల తోపాటు సిద్దిపేట షిటిమ్ సిబ్బంది ఏఎస్ఐ కిషన్ కానిస్టేబుల్ ప్రవీణ్ మహిళా కానిస్టేబుల్ రజిని మమత లతోపాటు పోలీస్ సిబ్బంది.





# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి



### సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

### హుస్నాబాద్ సిఐ కొండ్ర శీను



హుస్నాబాద్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి): హుస్నాబాద్ పట్టణంలోని వాణిజ్య వర్తక వ్యాపారులు దుకాణ సముదాయాల ముందు ఇలాంటి వాహనాలు నిలపనీయకుండా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని హుస్నాబాద్ సిఐ కొండ్ర శ్రీను వ్యాపారస్తులకు సూచించారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని వ్యాపారులతో ట్రాఫిక్ అంతరాయంపై మాట్లాడారు. వాహనదారులు ఇష్టానుసారంగా దుకాణాల ముందు నిలపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో పాటు ఇతరులకు ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. వ్యాపారస్తులు సేఫ్ అండ్ సేఫ్టీ కోసం ప్రతి దుకాణం ముందు రెండు సీసీ కెమెరాలు దుకాణం ముందు రోడ్డు కనిపించేలా ఏర్పాటు చేయాలని సూచించారు. అంబేద్కర్ చౌరస్తా, మల్లెచెట్టు చౌరస్తాలలో ట్రాఫిక్ అంతరాయం కలుగుతున్న దృష్ట్యా ఆర్టీసీ బస్సుల నిలిపివేతపై ఆర్టీసీ డిఎంతో మాట్లాడారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా బస్సులను ఆపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి, పోలీస్ సిబ్బంది, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

### కార్మికులకు కనీస వేతనం నెలకు 26000 రూ'లు అమలు చేయాలి

### సిఐటియు జిల్లా కోశాధికారి భాస్కర్ డిమాండ్



దుబ్బాక ప్రతినిదీ, నవంబర్ 13 (ప్రజా జ్యోతి): దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మికులతో కలిసి రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఇఐఖ్టీ జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మాట్లాడుతూ... తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర 4వ మహాసభలు 2025 నవంబర్ 18న సంగారెడ్డి లో నిర్వహిస్తున్నారని తెలిపారుప్రభుత్వ హాస్పిటల్స్ మరియు కాలేజీలలో పనిచేస్తున్న పేషెంట్ కేర్,శానిటేషన్ ,స్వీపర్, సెక్యూరిటీ తదితరుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా వైద్యారోగ్య శాఖలోని మెడికల్ ఎడ్యుకేషన్ మరియు తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని హాస్పిటల్స్,కాలేజీలు తదితర వాటిలో వేలాదిమంది అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పేషంట్ కేర్ శానిటేషన్ స్వీపర్సు సెక్యూరిటీ తదితర విభాగాలలో పని చేస్తున్నారనీ తెలిపారు.గత అనేక సంవత్సరాలుగా వీరీ సమస్యలు పరిష్కారం కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే 2021వ సంవత్సరంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం రూ,15600 రూపాయలు వీరికి ఇవ్వాలీ.కానీ రూ,11000 రూపాయలు మాత్రమే చెల్లిస్తూన్నారని విమర్శించారు. పిఎఫ్, ఈఎస్ఐ వాటాలు ప్రభుత్వమే జమ చేయాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్టర్లు పూర్తి వేతనం చెల్లించాలని ప్రభుత్వం కనీస వేతనం నెలకు 26000 రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. యూనిఫామ్,షూ బెల్ట్ తదితర వాటిని ప్రభుత్వమే సప్లై చేయాలన్నారు.చట్టం ప్రకారంగా లేబర్ డిపార్ట్మెం ట్ ఉత్తర్వుల ప్రకారం సెలవులు అమలు చేయాలనీ,నేషనల్ ఫెస్టివల్ హాలిడేస్ తో పాటు సంవత్సరానికి 12 క్యాజువల్ సెలవులు ఇవ్వాలనీ,చట్టం ప్రకారం అందరికీ ప్రావిడెంట్ ఫండ్ మరియు ఈఎస్ఐ సౌకర్యం అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక వంద పడకల హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు లావణ్య కార్యదర్శి మ్యాదరి ఇందిర ,కార్మికులు మహేశ్వరి, మల్లవ్వ ,కమల , బాల్ లక్ష్మి, జయలక్ష్మి ,భాగ్య, సత్యనారాయణ ,మహిపాల్, పరశురాములు ,అనిల్ ,సతీష్ తదితరులు పాల్గొన్నారు

## సిద్దిపేటలో యువజన ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ





సిద్దిపేట రూరల్ , నవంబర్ 13, (ప్రజాజ్యోతి) : యువత ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా ప్రతి సంవత్సరం నిర్వహించే యువజన ఉత్సవాలు ఈ నెల 18న పట్టణంలోని విపంచి కళా నిలయంలో జరగనున్న నేపథ్యములో గురువారం యువజన ఉత్సవాల పోస్టర్ను జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ కే. హైమావతితో కలిసి పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమములో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డీఆర్డీఓ జయదేవ్ ఆర్య, జిల్లా క్రీడలు మరియు యువజన శాఖ అధికారి వెంకట నరసయ్య, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కాళోజీ చైతన్యం మనకు స్ఫూర్తి

### టీపొడితో కాళోజీ చిత్రం చిత్రించి నివాళులు అర్పించిన

### భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు





రాయపోల్ ,నవంబర్ 13 (ప్రజా జ్యోతి): ప్రజాకవి పద్మవిబూషన్ కాళోజీ వర్ధంతి సందర్భంగా గురువారం నాడు రామకోటి కార్యాలయంలో టీపొడితో కాళోజీ చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ కోసం తన జీవితాన్ని దార పోసిన ప్రజకవి కాళోజీ



## బెజ్జంకిలో ఘనంగా గరుత్మంతుడి విగ్రహావిష్కరణ

బెజ్జంకి నవంబర్ 13(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానానికి సమీపంలో గల ఎడ్లబండి చౌరస్తా వద్ద నిర్మించిన శ్రీ మహావిష్ణువు వాహనమైన గరుత్మంతుని విగ్రహాన్ని గురువారం గరుడ విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. 18 అడుగుల ఎత్తులో సుమారు మూడు లక్షల వ్యయంతో అద్భుతంగా నిర్మించిన విగ్రహానికి, నిర్మాణ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు చేసి, గరుడ ప్రతిష్ట హోమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, శ్రీ మహావిష్ణువు వాహనంగా ప్రసిద్ధి గాంచిన గరుత్మంతుని విగ్రహ నిర్మాణానికి ముందుకు వచ్చిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గరుత్మంతుడు పుట్టుకతోనే మహాబలశాలి, వినయ శీలి అని, భక్తి, విశ్వాసం, ధర్మం వంటి అనేక విలువలకు ప్రతీక అని శాస్త్రాలు తెలియజేస్తున్నాయన్నారు. విగ్రహాన్ని ప్రతిష్ఠించడం తమకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అవినీతి పై దర్యాప్తు జరిపించండి

### కౌన్సిలర్ ముత్యాల శ్రీదేవి బుచ్చిరెడ్డి

మొదటి పేజీ తరువాయి..

జిల్లా కలెక్టర్ హైమావతిలకు పలు ఆధారాలతో కూడిన వివరాలను అందించారు. ఈ సందర్భంగా శ్రీదేవి బుచ్చిరెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులో ఉన్న సమస్యలు, రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, రేషన్ కార్డురానివారికి సంబంధించిన వివరాలను కలెక్టర్ , ఎంపీ లకు అందించినట్లు తెలిపారు.సిద్దిపేట మున్సిపాలిటీ , రెవిన్యూ డిపార్టుమెంటు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ , డబల్ బెడ్రూమ్ ఇండ్లు తదితర డిపార్టుమెంట్ లలో జరిగిన , జరుగుతున్న అవినీతి పైన ఎంక్వయిరీ కమిటీ వెయ్యాలని కలెక్టర్ , ఎంపీలకు ఆధారాలు సమర్పించడం జరిగిందన్నారు.. అతి త్వరలో ఎంక్వయిరీ కమిటీ వేసి చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారన్నారు. గతంలో కొందరు కౌన్సిలర్లు మున్సిపల్ లో జరిగిన అవినీతి పైన ఏసీబీ కి ఇవ్వగా ఎంక్వయిరీ చేశారు కానీ, అవినీతికి పాలు పడ్డ మున్సిపల్ చైర్ పర్సన్, అధికారుల పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు.

## మైనర్ ను ప్రేమ పేరు తో వేధించిన వ్యక్తి అరెస్ట్




సిద్దిపేట రూరల్ , నవంబర్ 13, (ప్రజా జ్యోతి) : మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధించిన వ్యక్తిని సిద్దిపేట టుటౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు.ఇన్స్పెక్టర్ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేటలోని రెండు పడక గదుల ఇంటి కాలనీ లో నివాసముంటున్న నిందితుడు మొహమ్మద్ సమీర్ (22) ఈ నెల పదవ తేదీన రాత్రి బాలిక ఇంటికి వెళ్లి ఆమె తల్లిదండ్రుల సమక్షంలో మీ కూతుర్ని ప్రేమిస్తున్నా, పెళ్లి చేసుకుంటానంటూ గొడవపెట్టుకున్నాడు. ఈ ఘటనపై బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఎస్ ఐ మొహమ్మద్ అసిఫ్ పదకొండవ తేదీన కేసు నమోదు చేశారు.అనంతరం పోలీసులు నిందితుడు సమీర్ను పదమూడవ తేదీన అరెస్ట్ చేసి, కోర్టులో హాజరుపరిచారు. కోర్టు పద్నాలుగు రోజుల న్యాయ పరమైన రిమాండ్ విధించగా, సమీర్ను సిద్దిపేట జిల్లా జైలుకు తరలించారు.ఈ సందర్భంగా ఎసిపి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు, బాలికలను వేదించే , చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.